# పెద్ద

## చంద్రమౌళి

"ఆఁ—వత్తా" అన్నాడు చక్రవర్తి. కళ్లద్దాలు సరిచేసుకుంటూ—సరిచేసుకుని కేష్‌బాక్సులో నుంచి పైసలు తీసి లెక్కపెడుతూ ఆగమయ్య వంక చూచాడు. అప్పటి కప్పుడే ఆగమయ్య తన ఎడం చేతి బొటన వ్రేలు స్టాంప్‌పాడ్ మీద వత్తి ఎబ్బెట్టెయ్యడానికి బదులు నిక్కరు జేబులోంచి అర్థ రూపాయ కలం తీసి పది పైసల చిళ్లమీద అది చిరిగిపోయేలాగ సంతకలు పెట్టడం పూర్తయిపోయి చక్రవర్తి చేతివంక చూస్తూ నిలబడ్డాడు. చక్రవర్తి నాలుగు కళ్లు ఆశ్చర్యంతో ఇంత కింతయి పోయినై "ఏమిటీ ? ఇదెప్పటినుంచి?" అని తన ఆశ్చర్యాన్ని ప్రకటించుకుని ఆగమయ్య గొణిగిన ఏదో సమాధానాన్ని వినీ వినిపించుకోకుండా మళ్లీ పైసలు లెక్కబెట్టి 'ఊ—ఎంచుకో' అన్నాడు. ఆగమయ్య పైసలు తీసుకుని ఎప్పుడు మాదిరిగా ఆరా అడగకుండా వెళ్లిపోతుంటే చక్రవర్తి తన కళ్లనే నమ్మలేకపోయాడు. అవును మరి—ఆగమయ్యను చక్రవర్తి ఇది క్రొత్తగా తెలుసుకోవటమా ?—అప్పటికే అయిదేళ్లయింది—కాని ......

ఐదేళ్ల క్రితం ఈడ కార్ఖానా 'షురూ' చేసినప్పుడు మొట్టమొదటగా చేరిన కూలీ పోచయ్య. వయసు మీద పడినా కులవృత్తి మానుకొని కూలిపనికే దిగినాడు—అతను రాబోయే రోజులను గురించి ఎంతగానో అనుకున్నాడు. అప్పటికి చక్రవర్తి ఇంకా చేరలేదు. పెద్ద దొర వచ్చి కార్ఖానా 'షురూ' చేయించినాక చేతికొచ్చిన పోరడు తిరుగుతుండడని—పోచయ్య—ఆగమయ్యసేత పెద్ద దొరకాల్మొక్కించి ఈడ కొలువు కుంచినడు. బొడ్డూడని పోరడు ఏం చేస్తడని దొర అడుగనూ లేదు, తాన చెప్పనూ లేదు రోజులు గడుస్తున్నకొద్దీ కార్ఖానాలో పని పెరిగి యింత కిందరుమంది చేరే రోజుకు తన మనిసని చక్రవర్తిని తీసుకొచ్చి రోజువారీ పనులు అప్పజెప్పాడు. పెద్ద దొర పైసలు మాత్రం తను చూసుకుంటూ వచ్చాడు. చిల్లరపనులన్నీ చక్రవర్తే చేసుకుపోతుండేవాడు. అదేమనిగాని, ఇదేమనిగాని చక్రవర్తిని పెద్ద దొర అడిగిందీ లేదు. పోచయ్య మొదలు ఆగమయ్య వరకు ఏదొచ్చినా ఏది రాకపోయినా తీర్పుకూ, ఓర్పుకూ చిన్న దొరకాడికి రావాల్సిందే. అదివరకు మడిసి సంచారం లేని నేల మీనకు సొరగమె దిగివచ్చినట్టనిపించింది. కులవృత్తిలో పూట గడవని రోజులు పోచయ్య ఎప్పుడో మరచిపోయాడు. ఆ వృత్తి ఆగమయ్య పాలిట పడనందుకు సంతోషించని దినం మటుకు లేదు. పనిసేచే కూలీల వయస్సుతో బాటు కార్ఖానా కూడా పెద్దదైంది. ఒకరోజు పెద్ద దొర అజమాయిషీలో పెద్ద పెద్ద మరలు దిగినై. ఆరోజు రోజంతా కూలీలంతా వింతగా ఎగబడి చూసినరు ఆటిని, ఆ మరలు ఎందుకో, ఏ పనికో ఒకరికి అంతుబట్టలేదు. ఆటికి యేనకుయే లయినయ్యనీ యిలాయిత్ నుంచి ఒడ దిగి సీధా వచ్చినయ్యనీ—ఆడినోట యీడుగా యున్నారు అంతా. ఆగమయ్యకు ఆరోజు పనిసెయ్య మనసుకాలేదు. ఆ మరలవంక వీలు దొరికినప్పుడల్లా చూతూ ఏదో ఆలోచనలతో సతమత మయ్యాడు.

కొద్ది రోజుల తరువాత ఎవరో కొత్తమంది వచ్చి చేరినారు పనిలో. ఆళ్లు కొత్త మరలు బిగించటం 'షురూ' చేసినరు. పాతోళ్లు యింత యింతగా సూడబోతే గదిమినట్టు సూసినరు. అంత దూరాన పాతోళ్లను సూసి యిక—యికలు పకపకలు పోతే—పాతోళ్లకు కారం రాసినట్టయింది. ఆగమయ్య మనసులో ఉత్సాహం తగ్గలేదు. ఆళ్ల లెక్కేంది తనకి, బిగించినాక ఆళ్లు పోతారు.

ఒకనాడు ఆగమయ్య ఆళ్లకాడ నిల్చుని ఏదో మాటలాడబోతే చూచి—చూచి "పోరా" అన్నారు కొత్తోళ్లు. ఆగమయ్యకు రోసం పొంగుకొచ్చింది. ఆడెవరు తనని "పోరా" అనేందుకు "నీ పని నువ్వు సూసుకోరాదురా" — అన్నాడు. గంతే — ఆళ్లలో ఓడొచ్చి గట్టిగా నూకినడు. ఆగమయ్య తుళ్లి పడబోయి— తప్పుకు నేలమీద తుపుక్కు మన్నాడు. ఆళ్లు కొరకొర సూసినరు. ఆగమయ్య మనసు కొత్త మరలు సూడాలనీ ఆటి పని తెలుసుకోవాలనీ రెపరెప లాడింది. ఆళ్లేనా మొగసిరి గలోళ్లు—అనే రోషమూ లెగిసింది. తన ఎనకాల జేరినోళ్లు ఆళ్లు ఆళ్ల రుబాబు లేంటి. పెద్ద దొరతో సెప్పాలి. తనకు పని యిమ్మని—యీ పని తను చేత్తాడని.

రానురానూ కొత్తోళ్లమీద—పాత కూలీల మనసు విరిగిపోయింది. ఆళ్లొచ్చినప్పుడు పాతోళ్లు ఎంత కలుపుగోలుగా ఉండా లనుకున్నారో—అదంతా వృధా అయిపోయింది. పాతోళ్లను దగ్గరకు రానీలేదు. కొత్తోళ్లు. మరలు బిగించిపోతా రనుకున్నవాళ్లు—యీడే స్థిరపడిపోయినారు. ఉంటే ఉన్నారు. ఈ రీవేంది ? 'యీరుబాబులు' ఈడ సాగనిస్తామా? ఉంటే మనలో ఒకళ్లుగా ఉండాలి. గంతే—మన కన్న ఆళ్ల గొప్పేంది ? ముందునుంచి ఉన్నోళ్లం మనం మన ఎనకే ఆళ్లు అని రోషం పెనేసుకుంది.

ఆగమయ్య అగ్గి రేపితే పోచయ్యలాంటి పెద్దలు—ఊకొండసె, పోరగాళ్లు మీకేం తెలుసు ? పెద్ద దొర ఉండె, చిన్న దొర ఉండె, మనకేంది ?—అని ఊరడించేవాళ్లు. కాని నెల తిరిగి—మరలు చేతికొచ్చి—పాతోళ్లకు బరువు పనే మిగిలిపోయినప్పుడు కొత్తోళ్లకు 'మాలే' అందించే పని 'బేఇమాన్' గా తోచింది పాతోళ్లకు— మానని గాయం మళ్లా లేచింది. తనఖా—కాద, పైసలు ఎంచుకునే అప్పుడు—కొత్తోళ్ల లెక్క చూసి—పాతోళ్ల మనసు 'పెనం' లెక్క అయింది. తమని చూసి యికిలిస్తూ బయటికి నడుస్తున్న కొత్తోళ్లని చూసి అటో—యిటో తేలాలి—అని నలుగురూ కూడబలుక్కొని ముందడు గేయబోయి—"ఇదుగో పోచయ్య మామ ! నువ్వు పెద్దమడిసివి. ఇప్పటిదన్క ఏ పెద్దతనం ఉంచినావ్. పోయి పెద్ద దొరని కలిసి అయిసో — పైసో చేయి.... యీ బేయిమానీ—యిగ సాగనీకు" అన్నారు. జరిగే పద్దతి పోచయ్యకు నచ్చలేదు. ఇన్నేళ్ల కొలువులో ఒక్కనాడు పెద్ద దొర ఎదుట నిలబడి తలెత్తి మాట్లాడింది లేదు. ఇగ యీ పొద్దు మరి—అందరూ ఆశతో తనవంకే చూస్తున్నారు—"ఏంది పెద్దమడిసీ—ఏంది—ఆలోసిస్తుండవ్" అన్నాడు భూమయ్య. ఆగమయ్య కళ్లు యింత లింతలు సేసుకు సూసినడు— పోచయ్య మాట్లాడ లేదు. పెద్ద దొర కారు హారను మ్రోగి—బుర్రుమని బయటకి వెళ్లిపోయింది.

రెండు రోజులు ఆలోచించినాక "తను పెద్దదొర కాడికి పోనన్నడు" ఖండితంగా పోచయ్య. ఆడితో నలుగు రైదుగురు దిగజారిపోయినరు. ఆగమయ్య ఆగలేదు. ఉడుకు రగతం ఉరకలేయించింది. "ఇంత దాని కిన్ని దినాలు ఆలోసించినవు గదయ్యా—" అన్నాడు. ఉక్రోషంగా "పోనీ నేనే—పోయి అడుగుత తప్పేమడుగత — ఆయన బువ్వ తింటున్నం. ఆయన బిడ్డలాటోళ్లం కామా ? కట్టసుకాలు ఆయనకి కాక ఎవళ్లకి సెప్పుకుంటాం. అచ్చే—నాతోని రండి" అన్నాడు ఆగమయ్య.

కాళ్ల ఎనిక కాళ్లు సాగినై. పెద్ద దొర 'కమర'లో 'బిజిలీ' చమక్ మన్నది. గేటుకాడ 'బోయి' రుకాయించినడు. "నీ దేందిరా—పోయి లోన అరుసుకురా" అన్నాడు ఆగమయ్య. 'బోయి' పోయివచ్చి తలుపు తీసినడు. "ఏరా—ఆగమయ్యా" అన్నాడు పెద్ద దొర. పైన పంఖా తిరుగుతున్నది. ఐనా ఆగమయ్య అంగి చెమటతో తడిసినాది పెయ్యిలోంచి సెగలు సెగలుగా రేగిన ఆవేశం రగతాన్ని కాగబెడుతున్నది. పెయ్యి ఎనిక్కి నడవమంటే మనసు ముందుకు నడవమంటున్నది. ఎదురుగా ఏనుగంత మనిషి పెద్దదొర. ఆగమయ్యకు ఏమి అడగాలో—ఏ మడుగ కూడదో తోచలేదు. "దొరా—నీ బానిసోళ్లం. ఇది అన్నాయం దొరా—ఇది అన్నాయం. ఇన్ని దినాలుగా నీ కాళ్లకాడ బతికినోళ్లం" అన్నాడు. ఆగమయ్య రొప్పుతూ — పెద్ద దొర ఆశ్చర్యంగా చూచి "ఏమిటి నువ్వనేది ?" అన్నాడు. "అదే అదే—ఆ కొత్తోళ్లు" ఆగమయ్యకు మాటసాగ లేదు. మనసుకన్న వేగంగా ఉద్వేగం పరుగెడుతున్నది. ఐనా బెరుకు బెరుకుగా చూచాడు. ఆలోచన ఒక్కసారి స్తంభించిపోయినట్టయింది. వెనకాతల తలుపు కివతల కాళ్ల త్రొక్కిడి. ఆగమయ్య నిలవదొక్కుకుని అన్నాడు. "ఆళ్ల గొప్పేంది దొరా ? ఆళ్లకన్న ముందునుండీ నీ కాళ్లకాడున్నాం దొరా—నీ బానిసోళ్లం— మమ్మల్ని 'బేయిమాన్' చెయ్యొద్దు దొరా."


పెద్ద దొర సిగరెట్టుపొగ పంఖా మీది వినురుతూ ఆగమయ్య వంక చూడు.

పెద్ద దొర ఏదో అంటాడని ఆగమయ్య ఒక క్షణం ఆగాడు. పెద్ద దొర ఆగమయ్య వంక చూస్తున్నాడు. అతనేమంటాడోనని. ఆగమయ్యకు వేశం జారిపోబోయింది. దాన్ని కూడ గట్టుకొని "అదికాదు దొరా—ఆళ్లకింత తనఖాలేంటి ? ఆ అల్లు

ఏంటి ? మాకన్న అళ్ల గొప్పేంటి దొరా ?" అన్నాడు.

ఇప్పుడు పెద్దదొర చూపులు అగమయ్య మీద నిల్చినై. సిగరెట్టు ఒక పీల్పు పీల్చి 'యాష్ ట్రేలో' పడవేస్తూ "ఇది నీకు పుట్టిన బుద్ధేనా?" వాళ్ల కొచ్చిన పనిలో వందోవంతు వచ్చా నీకు ? వాళ్ళు మెషిన్లు నడపగలరు. చెడిపోతే బాగు చేస్తారు. అందుకనే ...." అగమయ్య ఆవేశం వరదనీరైంది. "అళ్లేనా మొనగాళ్లు. అవని మాకిస్తే మేం చేస్తాం దొరా—నీ కాళ్లకాడ ఉంటాం. నీతోబాటే మేమూ పెరగాలి—కాని—" తను చెప్పేది వినకుండా అగమయ్య అడ్డు రావడంతో పెద్ద దొర చిరాకు పడ్డాడు.

"ఏమిటి నువ్వనేది ? నీ ఇష్టమొచ్చినట్లు వాగుతావ్ ? నౌఖరీ యిచ్చినందుకు సంతోషించు—మెషిన్లు నడుపుతాడు—మెషిన్లు—యీ మొఖమే—వాళ్ళు సీటిమీద అదివరకు నుంచీ పనిచేస్తున్న వాళ్లు. పని తెలిసినవాళ్లు. అవి నీ చేతికిస్తే ఏమవ్వా ఉందా ? ఇకముం దెప్పుడూ ఇలా నా దగ్గరకు రాకు—తెలిసిందా ?" అని బెల్ కొట్టాడు దొర. అగమయ్య ముఖం నిండా చెమట తుడుచుకుని బయటకు వచ్చాడు. బయటకు వస్తూనే అవమానంతో తల వేం వాలిపోయింది. లోపలికి వెళ్లినప్పుడు ఎంత ఆశతో వెళ్లాడో ఆ ఆశంతా రోషంగా మారిపోయినట్లయింది. తనలో తప్పేమీ లేకుండా ఈ మాటలు పడటం అతని మనసుకు కష్టం కలిగించింది. వేడి రక్తం పొంగులువారింది. కసి—ఎక్కడలేని కసి—ఎన్నడూ ఎగగని కసి. ముండ్ల పొదలాంటి కసి. అగమయ్య—కళ్లెత్తి ఎవరివంకా చూడలేదు. వెనకనుంచి తనని పిలుస్తున్న చక్రవర్తి మాటైనా వినిపించుకోకుండా పిచ్చివాడులా నడిచి బయటకు వెళ్లిపోయాడు.



ఊరంతా తిరిగి రాత్రి పొద్దుపోయి ఇంటికి వచ్చాడు. అగమయ్య మనసంతా ఏమిటోగా ఉంది. ఏ ఆలోచనా పాలుపోవటంలేదు. ముందు ఏమి చేయాలో తోచటంలేదు. రోజూ యీపాటికి బువ్వకు గునిసే అగమయ్య—ఈపొద్దు లేవలేదు. పోచయ్య ఎన్నెట్లో గుడిసెముందు నులకమంచం మీన కూర్చున్నవాడు కాస్తా కొడుకు దగ్గరకు వచ్చి అన్నాడు.

"మనం బానిసోళ్లం. రోషపడితే దినం గడుస్తుందా—? లే— లెగిచి— బువ్వ తిను— తిన్నదే దక్కుడు— పూరిమీన అలిగి అలిని తగిలేస్తే నేమాయే—సెప్పింది యినక పెడిపోతివి. ఆ దొరకాళ్లకాడ బతకాల్సినోళ్లం మనం — బువ్వపెట్టేనోడే బగమంతుడు—" "అయితే నేమాయే—అయన బిడ్డలాంటోణ్ణి కానా ? ఉన్నవాణ్ణి వదులుకొని పోకున్నట్లు— మన్ని కాదని—" తండ్రిమాటలకు త్రాసుపాములాగా లెగిసినడు. పోచయ్యకొడుకును, అడిమానానికి ఆడి నొదిలి— అడివంక చూస్తూ ఉండిపోయినడు.

ఆగమయ్య బువ్వ తినలేదు. వడ్డించిన అన్నాన్ని గసురుకున్నాడు. మనసు సెగలు గక్కుతున్నది. ఛీ—ఈ బాడఖోవు పనికిరాదు. పోతే మానమేది? ఎక్కడలేని తుస్కారమూ ఆగమయ్యకు కలిగింది. వెన్నెల, చల్లబరచటాని కన్నట్లు మంచు కురుస్తున్నది. ఆ వెన్నెట్లో చీకటిని వెతుక్కోవటానికి ప్రయత్నం చేస్తున్నాడు. ఆగమయ్య అతని మనసులోని చీకటి రేగుతున్న నిప్పురవ్వలా ఒకసారి వెలిగి ఆరిపోతున్నది. ఆ చీకటికి తోడుగా బయట చీకటిని వెతుక్కుంటున్నాడు అతను. ఒక చెంప ఆకలి వేస్తున్నది. ఒకచెంప అభిమానం ములుకులా పొడుస్తున్నది. ఉన్న ఫళాన కొత్తోళ్లని కొరుక్కు తినాలనిపించింది. మెషిన్లు నడిపే కుడిచేతి వేళ్లను నరికి ముక్కలు, ముక్కలు చేయాలనిపించింది. వాళ్లు తన ఎదుట లేకపోవటం చూచి చిరాకనిపించింది. దగ్గరగా ఉన్న పెంపుడుకుక్కని కసిగా కాలితో తన్నాడు. ఇన్నాళ్ల అయ్య ఎదుట సుట్ట తాగని మడిసి ఆడున్నాడన్న గేనమే లేక, సుట్ట సుట్టు, నిప్పు వేసి, సుట్ట పండు కొసతో కొరికి తుపుక్కున నేలమీద వూశాడు. పోచయ్య కొడుకువంక చూసి తప్పుకుని లోనకు బోయాడు. ఆగమయ్యను ఆలోశనలు ఏటకుక్కల్లా తరుముతూనై వ్. కితం క్షణపు ఆవేశం తగ్గిపోయి ఆళ్ల దేమిటో తప్పు—అళ్లని తోలుకొచ్చినాళ్ల ననాలి గాని. అయినా ఆళ్లంత 'రుబాబులు' సేయకూడదులేవయ్యా—మనసులో జగడ వగొతూనే ఉంది. ఆగమయ్యకు నిద్ర పట్టనే లేదు.

పొద్దున్నే కొడుకేదో ప్రళయం తెస్తాడను కొన్న పోచయ్య తనకన్నా ముందు లేచి రోజుకన్నా జల్దీ బయలెల్లిన ఆగమయ్యను చూస్తూ ఉండిపోయాడు. ఆగమయ్య సూటిగా కార్ఖానాకు వచ్చాడు. అప్పటికింకా ఎవరూ రాలేదు. చిన్నదొరమటుకు ఏవో లెక్కలు సూసుకుంటూ కూసుండాడు. ఆగమయ్య మామూలుగానే నవ్వుతూ చక్రవర్తికి దణ్ణంపెట్టాడు. చక్రవర్తి ఏదో అడుగబోయాడు. ఆగమయ్య మాట జారనీలేదు. ఆరోజు ఆగమయ్యలో క్రిందటిరోజు ఉ!రేగం

# స్పర్థ

చూడని కూలీలు "పైస లున్నాల్లు—ఎన్నేసాలేసినా సాగుతుంది. ఆగమయ్య రోసానికి బోతే—బొక్కలు బయడ బడతై" అన్నారు. ఆగమయ్య ఏమీ అనలేదు. నవ్వి వూరుకున్నాడు. కొత్తోళ్లతో కూడా కల్పించుకు మాట్లాడాడు. ఆళ్ళ యనుక్కున్నా నవ్వుకుని బయటకు వచ్చాడు.

తీరని కోరికల్లా రోజులు వెనకబడినై. ఉండుండి ఆగమయ్య మనస్సులోని పుండు రేగుతూనే ఉంది. కొత్తోళ్లని చూస్తుంటే తమకి జరిగినది అన్యాయమనిపించేది. పెద్ద దొర చేసిన అవమానం ఆగమయ్య మరిచిపోలేకపోయాడు. ఎన్నో తడవలు కొలువు మానేద్దా మనేదాకా వచ్చాడు. కాని, గుండె దడదడ లాటిడింది. ఎప్పుడూ ఏదో ఆలోసిస్తూండేవాడు. రాత్రిళ్లు నిద్రపోకుండా మబ్బుల వంక చూస్తూ ఎంతోసేపు మెళుకువగా ఉండేవాడు ఇప్పుడు అదివరకటిలా కార్ఖానా వదలగానే సూటిగా ఇంటికి రావంలేదు. ఎక్కడెక్కడ. తిరుగుతాడో—ఎప్పుడో పొద్దుపోయి వచ్చేవాడు రానురాను పైసలు కూడా ఇంటికాడ తక్కువిస్తూ వచ్చేడు. అనేక దఫాలు పోచయ్య కలుగజేసుకుని పలుకరించబోయేవాడు. ఆగమయ్య జారనిచ్చేవాడు కాదు. పోచయ్య ఏదైనా అడిగినా జవాబు చెప్పేవాడు కాదు. విలదీసి అడుగుతే గసుసుకొనేవాడు. సరిగా చెప్పేవాడు కాదు. ఎవల్లతోటే మునుపులా మాట్లాడటంలేదు. ఎప్పుడూ ఏదో ఆలోసిస్తూండేవాడు. రాత్రిపూట అందరూ నిద్రపోయినాక దివ్వె వెలిగించిగునుస్తూ గునుస్తూ ఏదో చదవబోయేవాడు.

ఒకరోజు పొద్దున ఆలస్యంగా వచ్చిన పెద్ద "చక్రవర్తి చూడు— ఆగమయ్య దేనికో వచ్చాడు." అంటుంటేచక్రవర్తి కళ్లజోడు సరిచేసుకుని— "మీ కోసమే వచ్చాడు" అన్నాడు. పెద్ద దొర అనుమానంగా ఆగమయ్య వంక చూస్తూ 'కమర' లోనికి పోతే, ఆగమయ్య ఆయన ఎనకనే లోపట్కుపోయాడు.

పెద్దదొర 'కమర' అదివరకటు 'కమర' కాదు. పరుపులున్న కుర్చీలు, ఫాన్‌లు తీసి, ఆటికి బదులు 'ఏర్‌కండిషన్' ఉంది. ఆగమయ్య మారిపోయిన 'కమర' వంక ఎగాదిగా సూసినడు. పెద్దదొర ఆగమయ్య వంక కొరకొర సూసి—"ఏమి కావాలి?" అన్నాడు. ఆగమయ్యకు రెండు సంవత్సరాలక్రితం తను పెద్ద దొర కమర లోకి వచ్చినరోజు గుర్తుకు వచ్చింది. ఇన్నాళ్ళ మనస్సులో రేగుతున్న బాధ పరవళ్ళు తొక్కుతున్నది. ఇన్నాళ్ళకి తన కోరిక తీరింది. ఇప్పుడు తన ఎదుట పెద్ద దొర ఉన్నాడు. "ఏమి కావాలి ?" అంటున్నడు. ఏమీ అక్కర్లేదని ఎంత కఠినంగా చెప్పగలడో అంత కఠినంగా చెప్పాలి. ఇప్పుడు పగ తీర్చుకోవాలి. ఇదే అదను. ఇక దొరకదు. పెద్దదొర ఆగమయ్య వంక చూస్తున్నాడు. మాట్లాడని ఆగమయ్య మనసులోని ఆలోచన లేమిటో గుర్తించలేక చూస్తున్నాడు. ఆగమయ్య ఒక్కసారి నిశ్చయం చేసుకున్నవాడిలా "నే నీ కొలువు మానుకుంటాను దొరా"—అన్నాడు. పెద్ద దొర ఆశ్చర్యపడి కళ్ళు పెద్దవిచేసి—సిగరెట్టు వెలిగించి "ఉ" అన్నాడు. పెద్ద దొర ఏదో అడుగుతాడని అనుకున్న ఆగమయ్య నిరుత్సాహపడ్డాడు. నిరుత్సాహపడి "నేను—వెల్డరు ట్రయినింగయిన దొర. ఇదుగో సర్టిఫికెట్టు" జేబులోంచి సర్టిఫికెట్టు తీసాడు ఆగమయ్య. పెద్దదొర యాంత్రికంగా ఆ సర్టిఫికెట్టు చేతులోకి తీసుకుని పైనుంచి క్రిందకు చూచాడు. ఏదో వర్కుషాపులో సాయంత్రంపూట పని నేర్చుకున్న సర్టిఫికెట్టది. ఆయన కళ్లు నమ్మలేనట్లుగా చూచాయి. "ఇదంతా ఎప్పుడు నేర్చుకున్నావోయ్' అన్నాడు పెద్ద దొర. ఆగమయ్య ఛాతి రెండంగుళాలు పెరిగింది. తప్పిపోయిన అదృష్టం తిరిగి వచ్చిన ట్లనిపించింది. "ఆనాడు—మరలు నడపటం నాకు రాదన్నావు గదా—దొరా—ఇప్పుడు చెప్పు—ఆళ్ల గొప్పేంది ? నాకు మరలుచేసే కంపెనీలోన కొలువు దొరికింది. నేను కొలువు మానేస్తాను" అన్నాడు ఆగమయ్య. పెద్ద దొర "అసాధ్యుడివే—ఆ నౌకరీ నేనే యిచ్చేవాడినిగా !" అన్నాడు. ఆగమయ్య తల వంచుకుని "నీ బాణిసొత్తే దొరా—కాని—నాకు శలవిప్పించు" అన్నాడు దణ్ణంపెట్టి వెనక్కు తిరుగుతూ.

పెద్ద దొర 'కమర' లోనుంచి బయటకు రాగానే చక్రవర్తి పిలిచాడు ఆగమయ్యను. ఆగమయ్య పైసలు తీసుకుని—పది పైసల స్టాంపు మీద ఇంగ్లీషుతో సంతకం పెడుతూంటే మొట్టమొదటిసారి ఆగమయ్య చేసిన సంతకం గుర్తుకొచ్చింది చక్రవర్తికి. అప్పుడు ఆగమయ్యలో ఇంత పగ—బుసలుకొట్టే పగ ఉన్నదని చక్రవర్తి గుర్తించలేదు. "పెద్ద దొర ఏమన్నాడోయ్—ఆగమయ్య" అన్నాడు చక్రవర్తి.

"అదేమిటి దొరా అట్ట పిలుస్తున్నావ్ క్రొత్తగా ఆయన మీన గాని, నీ మీన గాని నాకేం లేదు దొర" అన్నాడు. పెద్ద దొర 'కమర' వైపు చూస్తూ ఆగమయ్య. "అదేమిటి, పిచ్చివాడా? ఆన్నా డాయన ఆమాట అనకపోతే ఈనాటికి ఇంతవాడి వయ్యేవాడివా? ఆ రోసమే లేకపోతే ఎక్కడున్నవాడివి—అక్కడే ఉండేవాడివి" అన్నాడు చక్రవర్తి, కళ్లజోడు చొక్కా అంచుతో తుడుచుకుంటూ. ★

